## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 66 బుధవారం, జూన్ 5, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8

## తగ్గిన ఎన్డీఏ బలం..

# హ్యాట్రిక్ ఖాయం!



**లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు..**

- ఎన్డీఏకు 292, ఇండియా కూటమికి 234
- 240 సీట్లకే పరిమితమైన బీజేపీ
- మెజారిటీ కంటే 32 స్థానాలు తక్కువ
- ఎన్డీఏ భాగస్వాములపై ఆధారపడాల్సిందే
- పదేళ్ల తర్వాత కేంద్రంలో నిజమైన సంకీర్ణం
- 52 నుంచి 99 స్థానాలకు ఎగబాకిన కాంగ్రెస్
- గేమ్ చేంజర్ యూపీలో బీజేపీకి కేవలం 33 సీట్లు
- 49 సీట్లతో ఆదుకున్న తెలుగు రాష్ట్రాలు, ఒడిశా
- యూపీలో ఎస్పీకి 37, కాంగ్రెస్‌కు 6 స్థానాలు
- కేంద్రంలో అధికారంపై ఇండియా కూటమి కన్ను?
- జేడీ(యూ) సహా ఎన్డీఏ పక్షాలతో మంతనాలు!

న్యూఢిల్లీ: పాలక ఎన్డీఏ కూటమి పదేళ్ల జోరుకు బ్రేకులు ఎన్డీఏ సారథి బీజేపీ దూకుడుకు ముకుతాడు విపక్ష ఇండియా కూటమికి నైతిక విజయం కూటమి సారథి కాంగ్రెస్‌కు పునరుజ్జీవం లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు వెలువరించారు. గత రెండు ఎన్నికల ఆనవాయితీకి భిన్నంగా బీజేపీని ఈసారి మెజారిటీకి ఓ 32 స్థానాల దూరంలోనే ఉంచారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సొంతగానే 303 సీట్లు కైవసం చేసుకున్న కమలం పార్టీ ఏకంగా 63 స్థానాలు తగ్గి 240కే పరిమితమైంది. దాంతో నరేంద్ర మోదీ శకం మొదలయ్యాక తొలిసారిగా ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీఏ భాగస్వాములపై ఆధారపడాల్సిన పరిస్థితిలో పడింది. ఎన్డీఏ కూటమి కూడా కనాకష్టంగా మెజారిటీ మార్కు 272ను దాటింది. 2019లో 353 సీట్లు రాగా

(మిగతా 2వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి చరిత్ర సృష్టించింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకుగానూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏకంగా 165 సీట్లు గెలిచింది. సుమారు 94 శాతం సీట్లు సాధించి దేశంలోనే సంచలనం రేపింది. ఏపీ చరిత్రలోనే ఇది భారీ మెజార్టీ కాగా వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితమైంది. ఈ విజయంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మంగళవారం సాయంత్రం చంద్రబాబు మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వెళ్లారు. ప్రభుత్వ ఏర్పాటు, ప్రమాణ స్వీకారం తదితర అంశాలపై చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ 25 నియోజకవర్గాలకు ఏకంగా 21 సీట్లను కూటమి కైవసం చేసుకున్నది. టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 స్థానాలు గెలుచుకున్నాయి. జగన్మోహన్ రెడ్డి తన రాజీనామాను గవర్నర్‌కు పంపగా ఇప్పటికే ఏపీలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు చంద్రబాబు ఇల్లు, టీడీపీ కార్యాలయాల వద్ద భద్రత పెంచారు. కాన్వాయ్‌ని సిద్ధం చేస్తున్నారు. చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లి ఎన్డీయే కూటమి సమావేశంలో పాల్గొననున్నారు.



# కూటమి జయభేరి

**135 అసెంబ్లీ స్థానాలు టీడీపీ కైవసం.. 9న సీఎంగా బాబు ప్రమాణం!**

- పిఠాపురంలో పవన్.. పోటీ చేసిన 21 చోట్ల జనసేన జయకేతనం
- 11 స్థానాలకే వైసీపీ పరిమితం.. 8 చోట్ల బీజేపీ అభ్యర్థుల గెలుపు
- లోక్‌సభ స్థానాల్లో టీడీపీ-16, బీజేపీ-3, జనసేన-2, వైసీపీ-4
- ఖమ్మం టీడీపీ ఆఫీసులో కాంగ్రెస్ మంత్రి తుమ్మల సంబురాలు
- 165 స్థానాల్లో ఎన్డీయే గెలుపు.. ఏపీ చరిత్రలోనే మెజార్టీ విజయం
- 100 శాతం సీట్లు గెలిచిన జనసేన.. ఒక్కరు తప్ప మంత్రులంతా ఓటమి
- 21 ఎంపీ సీట్లు కూటమి కైవసం.. 4 సీట్లకే పరిమితమైన వైసీపీ

2లో



2లో

## మోదీని ప్రజలు తిరస్కరించారు

- బీజేపీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి..
- అదానీతో మోదీకి అవినీతి సంబంధాలు
- రాజ్యాంగాన్ని కాపాడేందుకే పోరాడాం
- టీడీపీ,జేడీయూ మా పాత మిత్రులు: రాహుల్
- నేడు ఇండియా కూటమి పక్షాల భేటీ

# కమల వికాసం.. కాంగ్రెస్ దరహాసం..



**ఎనిమిది స్థానాల్లో బీజేపీ విజయకేతనం..**
**హస్తం పార్టీకీ ఎనిమిది పార్లమెంటు స్థానాలు**

- దారుణంగా దెబ్బతిన్న బీఆర్ఎస్
- కేసీఆర్ ఇలాకా మెదక్‌లోనూ ఓటమి
- మల్కాజిగిరిలో ఈటల ఘనవిజయం

కమలం వికసించింది.. కాంగ్రెస్ మురిసింది.. గులాబీ వాడింది. తెలంగాణలో కమలం, హస్తం పార్టీలు ఫిఫ్టీ ఫిఫ్టీ షేరింగ్ సాధించాయి. ఓట్లు, సీట్లలో బీజేపీ ప్రభంజనం సృష్టించింది. నాలుగు నుంచి ఎనిమిది సీట్లకు పెరగడంతోపాటు ఓట్ల శాతమూ21 శాతానికి ఎగబాకింది. అధికార కాంగ్రెస్ కూడా ఎనిమిది సీట్లలో విజయకేతనం ఎగరేసింది. పదేళ్లపాటు రాష్ట్రంలో చక్రం తిప్పిన బీఆర్ఎస్ మాత్రం ఈసారి బొక్కబోర్లా పడింది. ఒక్క సీటును కూడా సాధించలేక చతికిలపడింది. ఓట్ల శాతమూ దారుణంగా తగ్గిపోయింది. మొత్తంగా లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు

(మిగతా 2వ పేజీలో)

## ఎంతో మంచి చేశాం.. ఇలాంటి ఫలితాన్ని ఊహించలేదు: వైఎస్ జగన్



2లో

# తగ్గిన ఎన్డీఏ బలం.. హ్యాట్రిక్ ఖాయం!

ఈసారి 293కే పరిమితమైంది. మరోవైపు 2019లో కేవలం 52 సీట్లతో కుదేలైన కాంగ్రెస్ బలం ఈసారి దాదాపు రెట్టింపైంది. 99 సీట్లలో గెలిచి సత్తా చాటింది. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి కూడా అంచనాలకూ మించి రాణించింది. 233 సీట్లు కైవసం చేసుకుని గౌరవప్రదమైన స్థానంలో నిలిచింది. అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి అనూహ్యంగా కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. 2019లో 62 సీట్లు నెగ్గిన పార్టీ ఈసారి ఏకంగా సగానికి సగం సీట్లు కోల్పోయి 33కే పరిమితమైంది. గత ఎన్నికల్లో చతికిలపడ్డ అఖిలేశ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ అక్కడ 38 స్థానాలతో దుమ్ము రేపింది. పశ్చిమబెంగాల్లో కూడా బీజేపీ అంచనాలను అందుకోలేక 12 స్థానాలతో సరిపెట్టుకుంది.

మమతా సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ 29 సీట్లతో సత్తా చాటింది. స్మృతీ ఇరానీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు ఓటమి చవిచూశారు. ఈసారి లోక్‌సభ ఫలితాలను ఏ ఎగ్జిట్ పోల్ సర్వే కూడా ప్రతిఫలించలేకపోవడం విశేషం. మొత్తమ్మీద కేంద్రంలో పదేళ్ల ఏక పార్టీ పాలనకు కాలం చెల్లి తిరిగి నిజమైన సంకీర్ణ శకానికి తెర లేచింది. విపక్ష కూటమి కూడా పదేళ్ల తర్వాత గణనీయ శక్తిగా రూపుదిద్దుకుంది. అంతటితో ఆగకుండా కేంద్రంలో అధికారంపైనా కన్నేసినట్టు సంకేతాలు వెలువడుతున్నాయి...!



### ఆకట్టుకున్న ఇండియా కూటమి

ఏడు విడతల్లో సుదీర్ఘంగా సాగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జూన్ 1తో ముగియడం తెలిసిందే. దేశమంతా ఉత్కంఠగా ఎదురు చూసిన ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం 8 గంటలకు మొదలైంది. ఎన్డీఏ కూటమి ఆధిపత్యం 300లోపు స్థానాలకు పరిమితం కాగా ఇండియా కూటమి తొలి రౌండ్ నుంచే అనూహ్య రీతిలో ముందంజ వేసింది. క్రమంగా పుంజుకుంటూ 200 స్థానాలు దాటేసింది. చూస్తుండగానే 233కు చేరి పరిశీలకులను కూడా ఆశ్చర్యపరిచింది. ప్రధాని మోదీ వారణాసిలో తొలి రౌండ్లో వెనకబడ్డారు! చివరికి ఆయన నెగ్గినా మెజారిటీ మాత్రం బాగా తగ్గింది. 2019లో 4.79 లక్షల మెజారిటీ రాగా ఈసారి లక్షన్నర పై చిలుకుతో సరిపెట్టుకున్నారు. బీజేపీలో మోదీ కంటే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్‌లకు ఎక్కువ మెజారిటీ రావడం విశేషం. మరోవైపు రాహుల్‌గాంధీ మాత్రం పోటీ చేసిన రెండు స్థానాల నుంచీ భారీ విజయం సాధించారు. ఆయనకు కేరళలోని వాయనాడ్‌లో 3.64 లక్షలు, యూపీలోని రాయ్‌బరేలీలో 3.9 లక్షల మెజారిటీ రావడం విశేషం.

### కీలక రాష్ట్రాల్లో బీజేపీ కుదేలు

కీలకమైన యూపీలో ఈసారి బీజేపీకి ఏకంగా 29 సీట్లకు కోత పడింది! మహారాష్ట్రలోనూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అక్కడి 48 స్థానాల్లో 2019లో 43 సీట్లు ఒడిసిపట్టిన ఎన్డీఏ ఈసారి కేవలం 17కు పరిమితమైంది! బీజేపీ బలం 23 నుంచి ఏకంగా 10కి తగ్గింది. అక్కడ కాంగ్రెస్ సీట్ల సంఖ్య 1 నుంచి ఏకంగా 13కు పెరిగింది. దాని భాగస్వాములైన శివసేన (యూబీటీ) 9, ఎన్సీపీ (ఎస్పీ) 7 సీట్లు గెలుచుకున్నాయి! బిహార్లోనూ ఎన్డీఏకు 9 సీట్లకు కోతపడింది. బీజేపీ 12, భాగస్వాములు జేడీ(యూ) 12, ఎల్జేపీ(ఆర్‌వీ) 5 సీట్లలో నెగ్గాయి. 2019లో క్లీన్‌స్వీప్ చేసిన రాజస్తాన్ (25)లో కూడా బీజేపీకి ఈసారి 11 సీట్లకు కోత పడింది. కర్నాటకలోనూ పార్టీ బలం 25 నుంచి 17కు తగ్గింది. బెంగాల్లో 6 స్థానాలు తగ్గాయి. మరో క్లీన్‌స్వీప్ రాష్ట్రం హరియాణా (10)లోనూ ఈసారి బీజేపీ ఐదే గెలిచింది. మధ్యప్రదేశ్‌లో మాత్రం మొత్తం 29 సీట్లూ నెగ్గి క్లీన్‌స్వీప్ చేసింది. గుజరాత్‌లో ఒక్కటి మినహా 24 సీట్లు గెలుచుకుంది. తూర్పు రాష్ట్రం ఒడిశా బీజేపీ నెత్తిన పాలు పోసింది. అక్కడి 21 లోక్‌సభ స్థానాల్లో బీజేపీకి ఏకంగా 20 దక్కాయి! ఏపీలో కూడా ఎన్డీఏ కూటమికి 21 సీట్లు దక్కాయి.

తెలంగాణలోనూ 2019లో 4 సీట్లలో నెగ్గిన బీజేపీ ఈసారి 8 స్థానాలు గెలుచుకుంది. అయితే కేరళలో తొలిసారి బోణీ కొట్టినా తమిళనాట మాత్రం సున్నా చుట్టింది. మరోవైపు ఇండియా కూటమి కీలక రాష్ట్రాల్లో దుమ్ము రేపింది. తమిళనాట మొత్తం 39 స్థానాలూ కూటమి ఖాతాలోనే పడ్డాయి! యూపీలో 2019లో కేవలం 5 స్థానాలతో సరిపెట్టుకున్న ఎస్పీ ఈసారి ఏకంగా 37 సీట్లు ఒడిసిపట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ బలం కూడా 1 నుంచి 7కు పెరిగింది. బెంగాల్లో టీఎంసీకి 7 సీట్లు, బిహార్లో కూటమికి 9 స్థానాలు పెరిగాయి. రాజస్తాన్లో 2019లో సున్నా చుట్టిన కాంగ్రెస్ ఈసారి 8 సీట్లు నెగ్గింది. హరియాణాలోనూ 5 స్థానాలు దక్కించుకుంది. కర్నాటకలో పార్టీ స్థానాలు ఒకటి నుంచి 8కి పెరిగాయి.

### ఓట్ల శాతం ఇలా...

బీజేపీ ఈసారి 36.58 శాతం ఓట్లు సాధించింది. ఇది 2019తో పోలిస్తే 0.72 శాతం తక్కువ. 2019 కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేసినా పార్టీ ఓట్ల శాతం తగ్గిపోవడం విశేషం. కాంగ్రెస్ ఓట్ల శాతం మాత్రం 19.46 నుంచి 21.22కు పెరిగింది. యూపీలో దుమ్ము రేపిన సమాజ్‌వాదీ పార్టీ ఓట్ల శాతం 2.55 నుంచి 4.59కు పెరిగింది. మాయావతి సారథ్యంలోని బీఎస్పీ ఓట్లు మాత్రం 2.04 నుంచి 1.58కు తగ్గిపోయింది. పశ్చిమబెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ ఓట్ల శాతం 4.06 నుంచి 4.38కు పెరిగింది. జేడీ(యూ) ఓట్ల శాతం 1.45 నుంచి 1.25కి తగ్గింది. ఆప్ ఓట్ల శాతం 0.44 నుంచి 1.11కు పెరిగింది. దక్షిణాదిన తమిళనాడులో పాలక డీఎంకే ఓట్ల శాతం 2.34 నుంచి 1.82కు తగ్గింది.

# కమల వికాసం.. కాంగ్రెస్ దరహాసం..

విలక్షణ తీర్పు ఇచ్చారు. కేంద్రంలోని అధికార బీజేపీ, రాష్ట్రంలోని అధికార కాంగ్రెసలకు చెరో ఎనిమిది సీట్లు ఇచ్చి 'సమ ధర్మం' పాటించారు. ఎంఐఎం ఎప్పటిలాగే హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకుంది. నల్లగొండ, భువనగిరి, ఖమ్మం, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, వరంగల్, జహీరాబాద్, పెద్దపల్లి స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది.

### బీజేపీ అభ్యర్థుల జయకేతనం..

దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఓటర్లు కలిగిన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్‌రెడ్డిపై 3,91,475 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ ఉన్నా.. ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. ఇక సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి రెండోసారి పాగా వేశారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై 52,792 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కావడంతో.. కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను తమ పార్టీలో చేర్చుకుని సికింద్రాబాద్ ఎంపీ టికెట్ కేటాయించింది. అయినా కిషన్‌రెడ్డి గెలుపును అడ్డుకోలేకపోయింది. కాగా, నిజామాబాద్‌లో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డిపై లక్షా 9వేల 241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీని సాధించి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ప్రధాని మోదీ కరిష్మా, పసుపు బోర్డు ఏర్పాటు.. అర్వింద్ గెలుపులో కీలకపాత్ర పోషించాయి.

### ఉత్కంఠ పోరులో డీకే అరుణ గెలుపు

మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానం బీజేపీ అభ్యర్థి డీకే అరుణ విజయకేతనం ఎగురవేశారు. ఫలితంపై చివరిదాకా ఉత్కంఠ కొనసాగిన ఈ స్థానంలో ఆమె తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై 4500 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపొంపదారు. రౌండ్, రౌండ్‌కు ఆధిక్యం ఇరువురి మధ్య మారుతూ వచ్చింది. ఈవీఎం ఓట్లలో డీకే అరుణకు 1800 మెజారిటీ మాత్రమే రాగా, పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో మెజారిటీ మరింత పెరిగింది. కరీంనగర్‌లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుపై 2,25,209 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మెదక్‌లో రఘునందన్‌రావు జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుపై 39,139 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇక ఆదిలాబాద్ గడ్డపై బీజేపీ మరోసారి సత్తా చాటింది. ఆ పార్టీ అభ్యర్థి గోడం నగేష్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 90,932 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాగా, భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 2,22,170 ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌పై విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థికి బూర నర్సయ్య గట్టి పోటీ ఇచ్చారన్న ప్రచారం జరినప్పటికీ ఫలితం మాత్రం భిన్నంగా వచ్చింది. కాగా, పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1,31,771 ఓట్ల మెజారిటీతో బీజేపీ అభ్యర్థి గొమాసే శ్రీనివాసపై విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మూడో స్థానానికే పరిమితమయ్యారు. ఇక్కడ బీజేపీ అనూహ్యంగా పుంజుకుంది. ఖమ్మం లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించింది. ఆ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి 4,67,847ఓట్ల ఆధిక్యంతో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై ఘనవిజయం విజయం సాధించారు. ఖమ్మంలో కాంగ్రెసకు ముగ్గురు మంత్రుల రూపంలో బలమైన నాయకత్వం, ఓటుబ్యాంకు ఉండడంతో అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ భారీ ఆధిక్యాలను సొంతం చేసుకుంది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఆ పార్టీ నుంచి రంగంలోకి దిగిన సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు సోదరుడైన డాక్టర్ మల్లురవి విజయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌పై 94,914 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మూడో స్థానానికి పరిమితం కావడం గమనార్హం. వరంగల్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి అరూరి రమేషపై 2,19,691 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఫలితంతో వరంగల్‌లో 15 ఏళ్ల తరువాత కాంగ్రెసకు గెలుపు లభించినట్లయింది. మహబూబాబాద్‌లో మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తన సమీప ప్రత్యర్థి మాలోతు కవితపై 3,46,089 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ 47,893 ఓట్ల మెజార్టీతో సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్‌పై గెలుపొందారు. బీబీ పాటిల్ బీఆర్ఎసను వీడి బీజేపీలో చేరినా ఓటమిని తప్పించుకోలేకపోయారు.

### ఫలితాలు నిరాశ కలిగించాయి ఫినిక్స్ పక్షిలాగా పుంజుకుంటాం: కేటీఆర్

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. అయితే దీంతో కుంగిపోకుండా మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న నమ్మకం తమకు ఉందని మంగళవారం ఎక్స్(ట్విటర్) వేదికగా ఆయన తెలిపారు. ఫినిక్స్ పక్షిలా తమ పార్టీ పుంజుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే తమకు అతిపెద్ద గౌరవమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించాక ఈ 24 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామని, అద్భుత విజయాలతో పాటు అనేక ఎదురు దెబ్బలు ఎదుర్కొన్నామని చెప్పారు. తాము 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 2018 లో 88 స్థానాలతో రెండోసారి గెలుపొందామన్నారు. అలాగే ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో 1/3 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఎంతో మంచి చేశాం.. ఇలాంటి ఫలితాన్ని ఊహించలేదు: వైఎస్ జగన్

గుంటూరు : కోట్ల మందికి సంక్షేమం అందించినా.. గతంలో జరగనంత మంచి చేసినా.. అన్ని వర్గాల మంచి కోసం ప్రతీ అడుగు వేసిన తమ ప్రభుత్వానికి ఇలాంటి ఫలితం వస్తుందని ఊహించనే లేదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఓటమిపై మంగళవారం సాయంత్రం ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు. "ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. యాభై మూడు లక్షల మంది తల్లులకు, మంచి చేసిన పిల్లలకు, వాళ్ల పిల్లలు బాగుండాలని తాపత్రయపడుతూ అడుగులు వేశాం. మరి ఆ అక్కచెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 66 లక్షల మంది అవ్వాతాతలకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ల విషయంలో మంచి చేశాం. వారి కష్టాన్ని అర్థం చేసుకుంటూ, వారి ఇంటికే ఫించన్ పంపిచే వ్యవస్థను తీసుకొచ్చాం. చాలీచాలని పెన్షన్ల నుంచి ఎంతో మంచి చేస్తూ అడుగులు



వేసినా కూడా ఆ అవ్వాతాతలు చూపించిన ఆప్యాయత ఏమైందో కూడా తెలియడం లేదు. ఇలాంటి ఫలితాల్ని ఊహించలేదు. పరిస్థితులు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది. 54 లక్షల మంది రైతులకు మంచి చేశాం. రైతన్నలకు తోడుగా రైతు భరోసా ఇచ్చాం. కోటి ఐదు లక్షల మందికి సంక్షేమం అందించాం. ఇచ్చిన మాట తప్పకుండా పేదలకు అండగా నిలబడ్డాం. పిల్లలు బాగుండాలని అడుగులు వేశాం. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ఆ ఆప్యాయత ఏమైందో అర్థం కావడం లేదు. ఆశ్చర్యంగా ఇలాంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదు" అని వైఎస్ జగన్ అన్నారు. సామాజిక న్యాయం చేసి ప్రపంచానికి చూపించాం. మేనిఫెస్టోను పవిత్రంగా భావించాం. చిత్తశుద్ధితో మేనిఫెస్టోను అమలు చేశాం. ప్రజల కోసం ఎంతో చేయాలని తాపత్రయపడ్డాం. మరి ఇంత చేసినా ఆ ఓట్లు ఏమయ్యాయో తెలియడం లేదు. చేయగలిగిన మంచి చేశాం. ఇప్పుడు చేయగలిగింది ఏం లేదు. ప్రజల తీర్పు తీసుకుంటాం. కానీ, పేదవాడికి తోడుగా.. అండగా ఎప్పుడూ నిలబడతాం" అని వైఎస్ జగన్ గద్గద స్వరంతో చెప్పారు. పెద్ద పెద్ద నేతల కూటమి ఇది. బీజేపీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్.. గొప్ప విజయానికి కూటమి నేతలకు అభినందనలు. నా తోడుగా నిలబడిన ప్రతీ నాయకుడికి, కార్యకర్తకి, స్టార్ క్యాంపెయినర్ నా అక్కచెల్లెమ్మలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏం జరిగిందో తెలియదుగానీ.. ఏం చేసినా, ఎంత చేసినా ఇంక 40 శాతం ఓటు బ్యాంకుని తగ్గించలేకపోయారు. కిందపడినా గుండె ధైర్యంతో పైకి లేస్తాం. ప్రతిపక్షంలో ఉండడం పోరాటాలు చేయడం నాకు కొత్త కాదు. ఎవరూ అనుభవించని రాజకీయ కష్టాలు అనుభవించా. నన్ను ఇబ్బంది పెట్టే పరిస్థితి వచ్చినా దేనికైనా సిద్ధం. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే వాళ్లకు ఆల్ ది వెరీ బెస్ట్" అని వైఎస్ జగన్ అన్నారు.



# కూటమి జయభేరి

**135 అసెంబ్లీ స్థానాలు టీడీపీ కైవసం.. 9న సీఎంగా బాబు ప్రమాణం!**

**పిఠాపురంలో పవన్.. పోటీ చేసిన 21 చోట్ల జనసేన జయకేతనం**

**11 స్థానాలకే వైసీపీ పరిమితం.. 8 చోట్ల బీజేపీ అభ్యర్థుల గెలుపు**

**లోక్‌సభ స్థానాల్లో టీడీపీ-16, బీజేపీ-3, జనసేన-2, వైసీపీ-4**

**ఖమ్మం టీడీపీ ఆఫీసులో కాంగ్రెస్ మంత్రి తుమ్మల సంబురాలు**

**165 స్థానాల్లో ఎన్డీయే గెలుపు.. ఏపీ చరిత్రలోనే మెజార్టీ విజయం**

**100 శాతం సీట్లు గెలిచిన జనసేన.. ఒక్కరు తప్ప మంత్రులంతా ఓటమి**

**21 ఎంపీ సీట్లు కూటమి కైవసం.. 4 సీట్లకే పరిమితమైన వైసీపీ**

హైదరాబాద్, జూన్ 4 : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి చరిత్ర సృష్టించింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకుగానూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏకంగా 165 సీట్లు గెలిచింది. సుమారు 94 శాతం సీట్లు సాధించి దేశంలోనే సంచలనం రేపింది. ఏపీ చరిత్రలోనే ఇది భారీ మెజార్టీ కాగా వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితమైంది. ఈ విజయంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మంగళవారం సాయంత్రం చంద్రబాబు మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వెళ్లారు. ప్రభుత్వ ఏర్పాటు, ప్రమాణ స్వీకారం తదితర అంశాలపై చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ 25 నియోజకవర్గాలకు ఏకంగా 21 సీట్లను కూటమి కైవసం చేసుకున్నది. టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 స్థానాలు గెలుచుకున్నాయి. జగన్మోహన్ రెడ్డి తన రాజీనామాను గవర్నర్‌కు పంపగా ఇప్పటికే ఏపీలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు చంద్రబాబు ఇల్లు, టీడీపీ కార్యాలయాల వద్ద భద్రత పెంచారు. కాన్వాయ్‌ని సిద్ధం చేస్తున్నారు. చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లి ఎన్డీయే కూటమి సమావేశంలో పాల్గొననున్నారు.

### టీడీపీకి సొంతంగా..

ఏపీలో మ్యాజిక్ ఫిగర్ 88 కాగా టీడీపీ 144 సీట్లలో పోటీ చేసి 135 చోట్ల విజయం సాధించింది. దీనిద్వారా సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సంఖ్యను సాధించింది. మిత్ర పక్షాలైన జనసేన 21 చోట్ల పోటీ చేసి అన్నిచోట్లా గెలుపొందగా, బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేసి 8 సీట్లలో గెలిచి ఉనికి చాటుకున్నది. ఈ ఎన్నికల్లో 'వై నాట్ 175' అంటూ ప్రచారం చేసిన వైసీపీ బొక్కబోర్లాపడింది. కంచుకోట రాయలసీమ బద్ధలుకాగా, కోస్తాంధ్రలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఉత్తరాంధ్ర కూడా ఆదుకోలేదు. దీంతో వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. పార్టీల అధినేతల్లో చంద్రబాబు నాయుడు కుప్పంలో 47వేల ఓట్లతో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరిలో 91వేలతో, పిఠాపురంలో పవన్ కల్యాణ్ 69,169 ఓట్లతో, పులివెందులలో వైఎస్ జగన్ 61,176 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.



# మోదీని ప్రజలు తిరస్కరించారు

**బీజేపీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి..**

**అదానీతో మోదీకి అవినీతి సంబంధాలు**

**రాజ్యాంగాన్ని కాపాడేందుకే పోరాడాం**

**టీడీపీ,జేడీయూ మా పాత మిత్రులు: రాహుల్**

**నేడు ఇండియా కూటమి పక్షాల భేటీ**

న్యూఢిల్లీ, జూన్ 4 : రాజ్యాంగంపై మోదీ, అమిత్ షా దాడిని ప్రజలు తిరస్కరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అమిత్ షాను వద్దని దేశం స్పష్టం చేసిందని, పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ నేతల తీరుపై సంతృప్తిగా లేమని ప్రజలు తెల్చేశారని పేర్కొన్నారు. అలాగే, మోదీ, అదానీ ఒకటే అని ప్రజలకు అర్థమైపోయిందని, మోదీ ప్రధానిగా లేకపోతే అదానీ కూడా ఉండలేరని స్టాక్‌మార్కెట్ సూచీలు చెబుతున్నాయన్నారు. అదానీ, మోదీకి అవినీతి సంబంధాలున్నాయని ఆరోపించారు. మంగళవారం సాయంత్రం ఇక్కడ కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఖర్గే, సోనియాగాంధీ, జైరాం రమేశ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. "రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఈ ఎన్నికల్లో పోరాడాం. మోదీ ప్రభుత్వం మా బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినప్పుడు, ముఖ్యమంత్రులను జైల్లో పెట్టినప్పుడు, పార్టీలను విచ్ఛిన్నం చేసినప్పుడు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడతారని నేను భావించాను. ఇది నిజమని లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో రుజువైంది. ఈ పోరాటంలో దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన వర్గాలు ఇండియా కూటమికి అండగా నిలబడ్డాయి" అని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు తమ పాత మిత్రులైన జేడీయూ, టీడీపీలను సంప్రదించే అంశంపై ఇండియా కూటమి నేతలు సమావేశమై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అందుకోసం బుధవారం సాయంత్రం ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో సమావేశం కానున్నట్లు తెలిపారు.



## భారతీయ జనతా పార్టీ

## విజయోత్సవ సంబరాలు భీముని మల్లారెడ్డి పెట్

## బండి సంజయ్ కుమార.గెలుపు విజయోత్సవాలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి జూన్ 4 రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ భారతీయ జనతా పార్టీ, పార్లమెంట్ అభ్యర్థి, గెలుపొందిన, సందర్భంగా.టపాకాయలు. కాల్ చి. సంబరాలు చేసుకోవడం జరిగింది బండి సంజయ్ కుమార్ గారి విజయోత్సవ సంబరాలు మిన్నంటాయి, బిముని మల్లారెడ్డిపేట భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు. గౌరవ సభ్యులు. సీనియర్ నాయకులు. విలేజ్. సభ్యులు విలేజ్ గౌరవ సభ్యులు బండి సంజయ్. కుమార్. గారికి రెండోసారి గెలిపించుకున్న. కరీంనగర్ ప్రజలు ప్రజానీకం. ప్రతి ఒక్కరికి. కృతజ్ఞతలు తెలియజేస్తూ. సంబరాలు నిర్వహించడం జరిగింది



## వీరభద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మురళి నాయక్ డీసీసీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే రామచంద్రునాయక్

కురవి మండలంమహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 4 మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం లో పార్లమెంట్ ఎన్నికల ఫలితాల విడుదల భాగంగా డోర్నకల్ నియోజకవర్గంలోనీ కోరవి మండల కేంద్రంలో శ్రీవీరభద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అలాగే మంత్రి కి మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి దీక్షలు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిబి సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం దైవదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారుమీడియా సమావేశంలో మంత్రి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మెజార్టీతో పార్లమెంట్ స్థలాలను గెలవబోతుందని అన్నారు బిఆర్ఎస్ నాయకులకు మరొకసారి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పేట్టబోతున్నారని వాక్యానించారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డోర్నకల్ నియోజకవర్గ మండల గ్రామ నాయకులు వివిధ విభాగాల నాయకులు యూత్ పాల్గొన్నారు



# చొప్పదండిలో 'బీజేపీ' సంబరాలు

## బిజేపికి ఓటువేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బండి సంజయ్ కుమార్ గెలుపొందడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బాణాసంచ కాల్చుతూ నృత్యం చేస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ బిజెపి పట్టణ కార్యకర్తలు అందరూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ.. బండి సంజయ్ గారికి పట్టణంలో సుమారు 6000 ఓట్లు వేసి బండి సంజయ్ గారి గెలుపుకు సహకరించిన పట్టణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేసారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెపురీ సత్యనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్ గుండెటి వెంకటరమణ మంచికట్ల మల్లేష్ జీట్ట కుమార్ మంద శ్రీరామ్ చల్లా అనూష్ తడురి శివ అనుకారి సాయికృష్ణ సిరిపురం గంగరాం మేడిచలిమి చంద్రయ్య పుదరి మధు వడ్లురి సుధాకర్ బోల్లం లక్ష్మీకాంతం అనుమాండ్ల కోటేష్ ఎలిగెటి వికాస్ కొక్కుల ప్రానిత్ రాజేందర్ స్వర్గం కళ్యాణ్ దండే సురేష్, రంజిత్ పవన్ రాజు వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థికి టి పి టి ఎఫ్ ఆర్థిక సాయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 4 మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయానికి చెందిన విద్యార్థి వరికోలు సాయి చరణ్ గత నెల 15వ తేదీన వరంగల్ లో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా చికిత్స కొరకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ ఆధ్వర్యంలో 30 వేల ఆర్థిక సాయం పాఠశాల ప్రిన్సిపల్ అనితకు అందజేశారు.ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ మహబూబాబాద్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం విద్యార్థి, వరంగల్ జిల్లా వంగపాడుకు చెందిన వరికోలు మహేందర్ కుమారుడు సాయి చరణ్ గత నెల 15వ తేదీ నాడు వరంగల్ లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వరంగల లోని అపోలో రీచ్, ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్నాడని, ఇప్పటివరకు వైద్య ఖర్చులకు ఎనిమిది లక్షలు ఖర్చు చేశారని, చికిత్సను కొనసాగించడానికి ఇంకా చాలా డబ్బులు ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపిన నేపథ్యంలో నిస్సహాయ స్థితిలో ఉన్న బాబు తల్లిదండ్రులు కుమారుని ప్రాణాలు కాపాడుకోవడానికి దాతలను ఆర్థిక సాయం కోరుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు హరీష్ తెలియచేసిన సందర్భంలో మా వంతు బాధ్యతగా ఈ ఆర్థిక సాయం చేస్తున్నామని అన్నారు. మేము చేస్తున్న ఆర్థిక సాయం తక్కువే అయినప్పటికీ ఈ విషయాన్ని తెలుసుకున్న మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి చికిత్స పొందుతున్న సాయి చరణ్ కి ఆర్థిక సాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు.సాయి చరణ్ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ అనిత మాట్లాడుతూ మా విద్యార్థి సాయి చరణ్ చికిత్సకు టీపిటిఎఫ్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించినందుకు వారికి కృతజ్ఞతలు



తెలియజేస్తున్నామని అన్నారు. విద్యార్థి చికిత్స కొరకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని దాతలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, జిల్లా నాయకులు సోమ విష్ణువర్ధన్, బలాష్టి రమేష్, మహబూబాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ ఉపేందర్ సజ్జనము విద్యాసాగర్, నాయకులు జి. అనిత, బి. బాలోజీ, నాయిని సుధాకర్, చిందం శ్రీనివాస్, గురుకుల విద్యాలయ ఉపాధ్యాయులు హరి ప్రసాద్, శ్యాంప్రసాద్,మురళి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు దేశం విజయ దుందుభి

## సంబరాలు జరుపుకున్న దేవరకొండ టీ డి పి పార్టీ శ్రేణులు

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:4దేవరకొండ.. తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన గెలుపు పట్ల దేవరకొండ పట్టణంలో మంగళవారం టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు తినిపించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలోనే కనీ విని ఎరగని రీతిలో తెలుగుదేశం మిత్రపక్షాలు ఆంధ్రప్రదేశ్లో విజయం సాధించిందని తెలిపారు. చంద్రబాబు గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు ,చింతపల్లి మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్, నేరేడు గోమ్ము మండల పార్టీ అధ్యక్షుడు కోతి అమరేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్, చందంపేట మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మచారి ,దొడ్డి శ్రీను ,జరుపుల జగన్ ,పీఏ పల్లి మండలం పార్టీ అధ్యక్షుడు సీతారాం యాదవ్, రామావత్ రాంబాబు నాయక్ ,వంశీ, శ్రీనివాస్, నాగార్జున, మోతిలాల్ నాయక్, అనిల్, బోడియా ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ 3,49,165 ఓట్ల ఆదిక్యంతో విజయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 4మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3,49,165 ఓట్ల ఆదిక్యంతో గెలుపొంది నందుకు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసి అధ్యక్షులు భారత్ చంద్రా రెడ్డి పిసిసి విన్నం శ్రీకాంత్ రెడ్డి అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ పది సంవత్సరాలు నుండి ఎలాంటి పదవి లేకుండా తన కాంగ్రెస్ తోనే ఉన్నానని దానికి ప్రతిఫలంగా ఈరోజు తనను ప్రజలు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు ఎన్నికల ఫలితాలు అనంతరం ఎంపీగా గెలిచి బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు మనకు ఓటు వేసిన ఓటర్లందరికి పాదాభివందనాలు తెలిపారు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని అన్నారు అదేవిధంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు..



# భారీ మెజారిటీతో గెలిచిన బడేటి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 4ఏలూరు నియోజక తెలుగుదేశం అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.తన ప్రత్యర్థి మాజీ ఉప ముఖ్యమంత్రి ,ఆరోగ్య శాఖ మంత్రి గా పని చేసిన ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ ( నాని) పై కనీ విని ఎరుగని రీతిలో 61261 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఏలూరులో ఆళ్ళనాని మీద వ్యతిరేకత,బడేటి కుటుంభంపై ఉన్న ప్రేమ ను ఏలూరు నగర ప్రజలు ఓటు రూపంలో చూపించారని,వాళ్ళకి ఎప్పుడు ఋణపడిఉంటానని ఏలూరు నూతన శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య అన్నారు.నన్ను అభిమానంతో ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటనని ఆయన తెలిపారు.



## భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 4 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. కార్యకర్తలు గజమాలతో కిరణ్ కుమార్ రెడ్డిని,రాజగోపాల్ రెడ్డిని,ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,బీర్ల ఐలయ్య మరియు భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,తంగళ్ళపల్లి రవికుమార్, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్,బర్రె జహంగీర్,ఈరపాక నరసింహ,గూడూరు నిఖిల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఎంపీగా గెలుపొందిన చామలకు,పార్లమెంట్ ఇంచార్జ్ రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి ఎంపీగా భారీ మెజారిటీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి మరియు భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్.అలాగే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, జనగాం ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు,కార్యకర్తల కృషిని శివరాజ్ గౌడ్ కొనియాడారు.



## ఓటర్లకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మంత్రి పోన్నం ప్రభాకర్



జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ జూన్ 4:హుస్నాబాద్ నియోజకవర్గం లోని నా కుటుంబ సభ్యులైనటువంటి కార్యకర్తల అందరి కృషి తోటి ఈ ఎన్నికల్లో కూడా 23,128 ఓట్ల మెజారిటీ ఇచ్చినటువంటి ఆ ప్రజలందరికీ చేతులు జోడించి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను వారికి నేను గతంలో గెలిచినప్పుడు ఏ విధంగా అయితే రుణపడి ఉండి సేవ చేస్తానని చెప్పినాను అదేవిధంగా ఐదు నెలలుగా అన్ని రకాలుగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేస్తేనే ఉన్నాను మీరు ఇచ్చిన ఈ ఆశీర్వాదం నన్ను మరింతగా ప్రోత్సాహపరిచిన నియోజకవర్గన్నీ ఆదర్శ నియోజకవర్గముగా తీర్చిదిద్దుతాని గత ఎన్నికల్లో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎక్కడికి వెళ్లినా హుస్నాబాద్ రాష్ట్రము లోనే ఆదర్శ నియోజకవర్గం అని చెప్పుకునే విధంగా చేస్తానని ఈ పథకాలు మరింతగా నా మీద బాధ్యతలు ఉంచిన నియోజకవర్గ ప్రజ నాయకులకు ఈ ఓట్లు రావడానికి కారణం అయినటువంటి ప్రతి జిల్లా,మండల,గ్రామా బూతు స్థాయి నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యయవాదాలు తెలియజేసారు మంత్రి పొన్నం ప్రభాకర్.ఎల్కతుర్తి మండలంలోని ప్రతి గ్రామ గ్రామానికి గడపగడప ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ కు ఓటు వేయాలని మన నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు చెప్పిన విధంగా వారు మాకు సహకరించి కాంగ్రెస్ రెండో స్థానంలో ఉండడానికి కృషి చేసిన ఎల్కతుర్తి మండల,గ్రామ ప్రజ ఓటర్ల అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు,శనిగరం వెంకటేష్,ఏర్రోల్ల శ్రావణ్,ఎర్రోళ్ల చైతన్య,మండ సుమన్ తదితరులు.

# 20 సంవత్సరాల వైసిపి కోటను బద్దలు కొట్టిన ముక్కా రూపానంద రెడ్డి

## 12400 మెజార్టీతో అరవ శ్రీధర్ గెలుపు



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 04ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం గత 20 సంవత్సరాలుగా వైసిపి కోటగా వైసిపి విజయం మోగిస్తున్న 20 సంవత్సరాల చరిత్రను రైల్వే కోడూరు నియోజకవర్గం వైసిపి కోటను బద్దలు కొట్టి విజయ డంకా మోగించిన ముక్కారూపానంద రెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేగా 12,400 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు ఈ విజయానికి రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు ప్రత్యేకంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారి శ్రీమతి ముక్కా వరలక్ష్మి రెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గం రాష్ట్ర టిడిపి మహిళ యువ నాయకురాలు ముక్కా శిరీష రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువ వ్యాపారవేత్త టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు అభిమాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ ప్రముఖ వ్యాపారవేత్త ముక్కా సాయి విశాల్ రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డితో కలిసి తిరుగులేని సుడిగాలి పర్యటన చేసి 20 సంవత్సరాల వైసిపి రైల్వే కోడూరు నియోజకవర్గం కోటను బద్దలు కొట్టి రైల్వే కోడూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా అరవ శ్రీధర్ ను గెలిపించి ఆంధ్రప్రదేశ్ నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోవు నారా చంద్రబాబునాయుడు వారికి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు గారికి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక కానుకగా రైల్వే కోడూరు గెలుపును అందించారు అందించారురైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజానీకానికి రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి రెడ్డి, దంపతులు అలాగే ప్రముఖ వ్యాపారవేత్త ముక్కా సాయి విశాల్ రెడ్డి, దంపతులు , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, టిడిపి రాష్ట్ర మహిళా యువ నాయకురాలు ముక్కా శిరీష రెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు







## పిన్నెల్లి కోటను బద్దలు కొట్టిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రంన్యూస్, జూన్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, వెల్దుర్తి . ఎన్నికల పోలింగ్ సమయంలో అల్లర్లతో దేశవ్యాప్తంగా సంచలనమైన పల్నాడు జిల్లా మాచర్లలో టీడీపీ గెలుపొందింది. అక్కడ టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై అన్ని రౌండ్లు ముగిసేసరికి 32,324 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో 20 ఏళ్లుగా మాచర్లను ఏలుతున్న పిన్నెల్లి కోటను జూలకంటి బద్దలుకొట్టినట్లయింది.



## చంద్రబాబుకు మోదీ ఫోన్

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 04ఆంధ్ర ప్రదేశ్టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు ఏపీలో కూటమి విజయం పట్ల అభినందనలు తెలిపారు మరోవైపు ఈ రాత్రికి అమరావతిలో చంద్రబాబు, పవన్ భేటీ కానున్నారు. కాగా జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమికి చంద్రబాబు సపోర్ట్ కీలకం కానుంది.

## పోలవరం గడ్డ జనసేన అడ్డా



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి 4 -6 - 2024 ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఊహించిన విధంగా జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి చెర్రీ బాలరాజు ఊహించని విధంగా 9000 వేలకి పైన మెజార్టీతో గెలవడం ఎంతో సంతోషకరంగా ఉందని జీలుగుమిల్లి మండలానికి స్వతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడటం నిలబడటమే కాకుండా తన సత్తా ఏంటో చూపించిన జనసేన క్యాడర్ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అలాగే బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరి కష్టం వృధా పోదని అందరికీ అందుబాటులో పాలన జరుగుతుందని జనసేన ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గడ్డం రవికుమార్ తెలియజేయడం అలాగే ఈరోజు ఎన్నికల ఫలితాల ఫలంగా జనసేన కార్యకర్తలు టిడిపి బిజెపి కార్యకర్తలు జిలుగుమిల్లి మండలం భారీ ర్యా రంగులు సరదాలతో టపాసులతో ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాటి ఆకులు గూడెం జనసైనికుడు మామిళ్ళ బలరాం తెలియపరిచారు

## యర్రబాలెం లో టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తల సంబరాలు



జనసముద్రంన్యూస్, జూన్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మం గళ వారం వచ్చిన ఎలక్షన్ ఫలితాల్లో నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి విజయం సాధించటంతో వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో టీడీపీ,జనసేన కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ జై జేబిఆర్, జై జై జేబిఆర్, జై తెలుగుదేశం, జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెహ్రూ గెలుపు ప్రతీ కార్యకర్త విజయం

### గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు



గోకవరం. జన సముద్రం న్యూస్ జూన్.4 జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ విజయం ప్రతి కార్యకర్త గెలుపని గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు అన్నారు. ఎన్నో అక్రమ కేసులను భరిస్తూ.. నెహ్రూ అజెండాను ముందుకు తీసుకెళ్లి దీటుగా నిలబడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని కన్నబాబు తెలిపారు.అదే విధంగా జగ్గంపేట నియోజకవర్గంలో కుంటుబడిన అభివృద్ధిని జ్యోతుల నెహ్రూ ద్వారా ముందుకు తీసుకెళ్లడానికి సహకరించిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు ఆయన అన్నారు. అదేవిధంగా కూటమిలో భాగమైన జన సైనికులు, బిజెపి నాయకులు నెహ్రూ వెంట నడవడం, ఈ విజయంలో భాగస్వాములు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని కన్నబాబు అన్నారు. గోకవరం మండలంలో 15,521 ఓట్లు మెజార్టీ నెహ్రూకు ఇవ్వడం జరిగిందని, ఇది ఎన్నడూ జరగలేదని ఇంతటి భారీ మెజారిటీలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని కన్నబాబు తెలిపారు. అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడు సాధ్యం కాలేనిది కనివిని ఎరుగని రీతిలో 52,775 ఓట్లు మెజార్టీ జ్యోతుల నెహ్రూ సాధించారని ఇంతటి భారీ మెజార్టీ సాధించిన నెహ్రూకు గోకవరం మండలం తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు అని కన్నబాబు అన్నారు.

# తెలుగు దేశం కూటమి సూపర్ హిట్

## విశాఖలో తిరుగులేని ప్రభంజనం సృష్టిస్తున్న సైకిల్ కూటమి





జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,,4,జూన్,ఇప్పుడు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో లోక్సభ శాసనసభ ఎన్నికల ఫలితాలలో ఎవరు ఊహించని విధంగా తెలుగుదేశం పార్టీ, ఎన్ డి ఎ కూటమి అభ్యర్థులు ప్రభజనాలు సృష్టిస్తున్నారు,,రికార్డ్ మెజరిటీలతో విజయం దిశగా దూసుకుపోతున్నారు,,విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గా పోటీ చేసిన వంశి కృష్ణ శ్రీనివాస్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ పై 64,594 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు,,విశాఖ ఉత్తర నియోజకవర్గ కూటమి అభ్యర్థి (బీజేపీ)విష్ణు కుమార్రాజు తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే కే రాజు పై 46,,000ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు,,విశాఖ తూర్పు నియోజక వర్గ నుంచి టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు తన సమీప ప్రత్యర్థి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యం వి వి సత్యనారాయణ పై 70,877ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు,,విశాఖ పశ్చిమ నియోజక వర్గ అభ్యర్థి పెత్తకంశెట్టి గణబాబు తన సమీప ప్రత్యర్థి 35,184ఓట్ల మెజారిటీ తో తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పై విజయం సాధించారు,,గాజువాక నియోజక వర్గం నుంచి టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ రావు కడపటి వార్తలు అందేసరికి తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై 88,817 ఓట్ల ఆధిక్యంతో విజయం దిశగా దూసుకుపోతున్నారు,,పెందుర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు(జనసేన)తన సమీపప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నాపురెడ్డి ఆదిప్ రాజ్ పై 77,715 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు,,భీమిలి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి(తెలుగుదేశం)గంట శ్రీనివాస్ రావు తన సమీప ప్రత్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) పౌకడపటి వార్తలు అందేశరికి 86,500 ఓట్ల లీడింగ్ తో విజయం వైపుగా దూసుకుపోతున్నారు,,అనకాపల్లి నియోజక వర్గ కూటమి అభ్యర్థి (జనసేన) కొణతాల రామకృష్ణ తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరసల భరత్ కుమార్ పై 64,329 ఓట్ల మెజారిటీ తిరుగులేని విజయాన్ని సాధించారు,,ఇక విశాఖ లోక్సభ అభ్యర్థి మతుకుమిల్లి భరత్ కడపటి వార్తలు అందేశరికి 4లక్షల73వేల ఓట్ల రికార్డ్ మెజారిటీ తో తన సమీప ప్రత్యర్థి బొత్స ఝాన్సీ పై ఆధిక్యం తో విజయం దిశగా దూసుకుపోతు న్నారు,,ఇక అనకాపల్లి లోక్సభ కూటమి అభ్యర్థి సి యం రమేష్ (బీజేపీ) తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పై 2,85,529 ఓట్ల మెజారిటీ తో విజయం దిశగా దూసుకుపోతున్నారు,, ఇప్పుడు వెలువడుతున్న ఫలితాల పై చాలా మంది ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు,,ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ బోయే కొత్త ప్రభుత్వం మంచి పరిపాలన అందించాలని కోరుకుంటున్నాం అని చాలా మంది ప్రజలు తమ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు,


## తెలుగు దేశం కూటమి సూపర్ హిట్

విశాఖలో తిరుగులేని ప్రభంజనం సృష్టిస్తున్న సైకిల్ కూటమి

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,,4,జూన్,ఇప్పుడు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో లోక్సభ శాసనసభ ఎన్నికల ఫలితాలలో ఎవరు ఊహించని విధంగా తెలుగుదేశం పార్టీ, ఎన్ డి ఎ కూటమి అభ్యర్థులు ప్రభజనాలు సృష్టిస్తున్నారు,,రికార్డ్ మెజరిటీలతో విజయం దిశగా దూసుకుపోతున్నారు,,విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గా పోటీ చేసిన వంశి కృష్ణ శ్రీనివాస్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ పై 64,594 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు,,విశాఖ ఉత్తర నియోజకవర్గ కూటమి అభ్యర్థి (బీజేపీ)విష్ణు కుమార్రాజు తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే కే రాజు పై 46,,000ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు,,విశాఖ తూర్పు నియోజక వర్గ నుంచి టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు తన సమీప ప్రత్యర్థి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యం వి వి సత్యనారాయణ పై 70,877ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు,,విశాఖ పశ్చిమ నియోజక వర్గ అభ్యర్థి పెత్తకంశెట్టి గణబాబు తన సమీప ప్రత్యర్థి 35,184ఓట్ల మెజారిటీ తో తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పై విజయం సాధించారు,,గాజువాక నియోజక వర్గం నుంచి టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ రావు కడపటి వార్తలు అందేసరికి తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై 88,817 ఓట్ల ఆధిక్యంతో విజయం దిశగా దూసుకుపోతున్నారు,,పెందుర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు(జనసేన)తన సమీపప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నాపురెడ్డి ఆదిప్ రాజ్ పై 77,715 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు,,భీమిలి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి(తెలుగుదేశం)గంట శ్రీనివాస్ రావు తన సమీప ప్రత్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావ ౨(అవంతి) పౌకడపటి వార్తలు అందేశరికి 86,500 ఓట్ల లీడింగ్ తో విజయం వైపుగా దూసుకుపోతున్నారు,,అనకాపల్లి నియోజక వర్గ కూటమి అభ్యర్థి (జనసేన) కొణతాల రామకృష్ణ తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరసల భరత్ కుమార్ పై





64,329 ఓట్ల మెజారిటీ తిరుగులేని విజయాన్ని సాధించారు,,ఇక విశాఖ లోక్సభ అభ్యర్థి మతుకుమిల్లి భరత్ కడపటి వార్తలు అందేశరికి 4లక్షల73వేల ఓట్ల రికార్డ్ మెజారిటీ తో తన సమీప ప్రత్యర్థి బొత్స ఝాన్సీ పై ఆధిక్యం తో విజయం దిశగా దూసుకుపోతు న్నారు,,ఇక అనకాపల్లి లోక్సభ కూటమి అభ్యర్థి సి యం రమేష్ (బీజేపీ) తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పై 2,85,529 ఓట్ల మెజారిటీ తో విజయం దిశగా దూసుకుపోతున్నారు,, ఇప్పుడు వెలువడుతున్న ఫలితాల పై చాలా మంది ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు,,ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ బోయే కొత్త ప్రభుత్వం మంచి పరిపాలన అందించాలని కోరుకుంటున్నాం అని చాలా మంది ప్రజలు తమ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు,,


# కోడ్" ముగిసిన వెంటనే "అంబేద్కర్ అభయహస్తం" పథకాన్ని అమలు చేయాలి

## అర్హులైన వారి రోధనలను ప్రభుత్వం ఆలకించాలి.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 జూన్కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం "దళిత బంధు పథకం" ప్రవేశం పెట్టిన విషయం తెలిసిందే.హుజురాబాద్ నియోజకవర్గంలోని స్థానిక చోటే, బడే మియా నాయకులు ఆ పథకం క్షేత్రస్థాయిలో ఇంటింటికి అమలు చేయడంలో విఫలం కావడం జరిగింది.ఇటీవల ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆ పథకానికి బ్రేక్ పెట్టడంతో లబ్ధిదారులు గగ్గోలు పెట్టడం మూలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ముగిసిన తర్వాత అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. లోక్ సభ ఎన్నికల ఫలితాలు కూడా ఈ రోజు జూన్ 4న సాయంత్రం విడుదల కావడం జరిగింది.దీంతో జూన్ 6వ తేదీతో ఎన్నికల "కోడ్" ముగిసిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం "అంబేద్కర్ అభయ హస్తం" గా మార్చి ఆ పథకాన్ని పూర్తిస్థాయిలో దళిత సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలకు, అందే విధంగా అమలు చేయాలని అర్హులు(లబ్ధిదారులు) తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అధినేత, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తక్షణమే హుజురాబాద్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి "అంబేద్కర్ అభయహస్తం" పథకాన్ని దళిత కుటుంబాలకు క్షేత్రస్థాయిలో అందించే విధంగా ఆదేశాలు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.రెండో విడత లబ్ధిదారులు, కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ.. స్థానిక గ్రామాలలో, మండలాల లీడర్ల చుట్టూ.. ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు.కానీ ఫలితం లేకుండా పోయింది.హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ "వొడితల ప్రణవ్" ప్రతి దళిత కుటుంబానికి వెన్నంటూ ఉండాలని, అర్హులైనవారు, రెండో విడత లబ్ధిదారులు కోరుతున్నారు."అంబేద్కర్ అభయ హస్తం" పథకంపై "వొడితల ప్రణవ్" జోక్యం చేసుకొని తక్షణమే ముఖ్యమంత్రి "రేవంత్ రెడ్డి" దృష్టికి తీసుకువెళ్లి "సచివాలయం" (సెక్రటేరియట్ -హైదరాబాద్) లో చర్చలు జరపాలని, హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులు, ప్రజాసంఘాల నాయకులు, నూతన యువ జంటలు, మేధావి వర్గాలు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

## మెదక్ గడ్డపై ఎగిరిన కాషాయపు జెండా



జన సముద్రంన్యూస్, జూన్ 4, మెదక్ మెదక్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు విజయం సాధించారు బిఆర్ఎస్ కంచుకోటలో బిజెపి గెలవడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇలాకలో కాషాయం జెండా రెపరెపలాడింది మెదక్ గడ్డపై రఘునందన్ రావు అడ్డా అంటూ పార్టీ శ్రేణులు మరియు బిజెపి నేతలు ఆనందాలతో నినాదాలు చేశారు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదుపై బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు విజయం సాధించారు



## ఆర్కే ఫౌండేషన్ ఆశ్రమానికి బియ్యం వితరణ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 04, మధిర పట్టణ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మంచి మనసున్న మనిషి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిత్యాన్నదాత శ్రీ పాగి బాలస్వామి గారి పుట్టినరోజు సందర్భంగా వారి స్నేహితులు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి బియ్యం వితరణ గా అందజేశారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న పాగి బాలస్వామి గారికి అభినందనలు తెలియజేస్తూ బియ్యం వితరణగా అందజేసిన వారి స్నేహితులు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ , ఆయుష్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కందుల రాంబాబు ,మధిర పట్టణ ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ నాయకులు శ్రీ చావల రామరాజు, తాండ్ర తిరుమలరావు మాదాల రామారావు గార్లకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.



## శాస్త్రోక్తంగా యాదాద్రి శ్రీవారికి నిత్య కళ్యాణం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.04)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నిత్య కళ్యాణాన్ని అర్చకులు మంగళవారం శాస్త్రోక్తంగా జరిపించారు .ఉదయం స్వామివారికి సుదర్శన నరసింహ హెూమం నిర్వహించిన అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో తూర్పునకు అభిముఖంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి ఆగమశాస్త్రానుసారం కళ్యాణోత్సవం జరిపించారు.సుమారు రెండు గంటల పాటు సాగిన వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ముక్కులు తీర్చుకున్నారు.



## ఈటెల గెలుపుతో హుజురాబాద్ లో స్వీట్లు పంపిణీ

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 4: మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హుజురాబాద్ ఆటో యూనియన్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ 3.80 లక్షల మెజార్టీ సాధించడం.బిజెపి కేంద్ర మంత్రివర్గంలో మంచి స్థానం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ నాయకులు పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన దేవునూరి శ్రీకాంత్,సిర్సపల్లి గ్రామానికి చెందిన చొప్పరి ప్రశాంత్,తదితరులు ఆటో డ్రైవర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.





## భువనగిరి ఎంపీగా గెలుపొందిన చామలకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి ఎంపీగా విజయం సాధించినటువంటి చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్,నాయకులు వనం శ్రీశైలం గౌడ్,మాద శంకర్,బింగి శ్రీనివాస్ తదితరులు.

# ఉపాధి కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలి

### ఆధార్ కార్డు లింక్ తో కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

### కొత్తగా పని అడిగిన వారికీ జాబ్ కార్డులు ఇవ్వకుండా ఉన్నవారిని తీసి వేస్తున్నారు.



జనసముద్రం న్యూస్ జూన్ 4 మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్మికులతో అఖిలభారత రైతుకూలి సంఘం మండల అధ్యక్షులు కామ్రేడ్ రామగిరి బిక్షం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం మాట్లాడుతూ వలస కూలీలను నివారించే లక్ష్యంతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. కానీ పాలకులు ఈ పథకానికి తగినన్ని నిధులు కేటాయించకుండా ఏటేటా నిధులో కోత విధించి నిర్వీర్యపరుస్తూ క్రమంగా ఈ పథకాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు. కొత్తగా పని అడిగిన వారికి జాబ్ కార్డులు ఇవ్వకుండా ఉన్నవారిని తీసివేస్తున్నారని చేసిన పనికి బిల్లులు చెల్లింపులలో వారాల తరబడి నెలల తరబడి తీవ్రంగా జాప్యం జరుగుతుందని, బిల్లుల చెల్లింపులో ఆధార్ కార్డు లింక్ చేయడం సైట్ ఓపెన్ కావడం లేదని సాకుతో కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రదేశంలో కనీస మరోసారి మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదని, రోజు కూలి 600/-కు పెంచి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వారానికి ఒకసారి బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని పని ప్రాంతంలో గడ్డపారులు పారలు టెంటు మెడికల్ కిట్టు సౌకర్యాలు దూరమైతే అదనంగా ఆటో చార్జీలు ఇవ్వాలని, మేట్లకు గౌరవ వేతనం యివ్వాలని ఈ పథకాన్ని పటిష్టపరిచి సక్రమంగా అమలు చేయాలంటే తగిన నిధులు కేటాయించాలని లోపాలను సరిచేసి రోజు కూలి పని దినాలను పెంచాల్సి అవసరం ఉందని ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు తగిన కేటాయింపులు సౌకర్యాలు సాధించుకునేందుకు ఉపాధి కార్మికులు రేపు జరిగే ధర్నాలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, కొదుమూరి నాగేశ్వరావు ,శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అభిమాన సంఘ ప్రతినిధుల సర్వే అంచనాల ప్రకారం స్వర్గీయ ఎన్టీఆర్ జన్మదిన కానుకగా ఏపీ ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం అందించారు



జన సముద్రం జూన్ 4 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలు తాము ఆరాధ్య నటుడిగా ఆరాధించి అభిమానించే విశ్వ విఖ్యాత నటుడు, పేద ప్రజల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు చట్టసభలలో ప్రతినిధులుగా అధిక శాతం మందికి అవకాశాలు కల్పించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారి 101 వ జయంతి కానుకగా ఏపీ ప్రజలు తెలుగుదేశం పార్టీకి నభూతో నభవిష్యతి అనే రీతిలో తెలుగుదేశం పార్టీకి అధికారం అందించారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ తెలిపారు.ఏపీ ఎన్నికలసందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘాల వారు నిర్వహించిన సర్వేలో కూడా ఈ విషయం స్పష్టంగా తెలిసిందని, ఏపీ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, భాజపా మిత్రపక్షాలు విజయం సాధిస్తాయని శ్రీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారని గతంలోనే సోషల్ మీడియా ద్వారా ప్రచారం కూడా నిర్వహించారని ఎన్టీఆర్ అభిమాన సంఘ ప్రముఖులు తెలియజేశారు.తనను ఆరాధించి అభిమానించిన తెలుగు ప్రజల సంక్షేమం కోసమే పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్ సేవలకు గుర్తింపుగా ఎన్టీఆర్ జన్మదిన కానుకగా ఏపీ ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం అందించినందుకు తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎన్టీఆర్ అభిమాన సంఘం ప్రముఖులు రామా వజ్జల .రవికుమార్, బి. రామాచార్యులు పేర్కొన్నారు. ఏపీలో నూతనంగా ఏర్పడే ప్రభుత్వం స్వర్గీయ ఎన్టీఆర్ అమలు చేసిన విధానాలతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నూతన ప్రభుత్వం కృషి చేయాలని వారు తెలిపారు.



## ఎంపీగా విజయం సాధించిన చామలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం,రాష్ట్ర నాయకురాలు కీర్తి రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలింగ్ కేంద్రం దగ్గర భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గా విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి





## జూన్ 20 న లా సెట్ ఫలితాలు 6న ప్రాథమిక కీ విడుదల

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 జూన్తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయ శాస్త్ర కోర్సులో ప్రవేశానికి జూన్ 3న లా సెట్ పరీక్ష నిర్వహించడం జరిగింది.3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లా సెట్ -2024 తో పాటు, పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీ లా-సెట్ 2024 కి సంబంధించిన పరీక్షలు సోమవారం జరిగాయి.పరీక్షలకి 79.45 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది.మూడు సంవత్సరాల లాసెట్-2024 పరీక్షలను రెండు సెషన్లలో నిర్వహించారు.లా సెట్, పీజీ లా సెట్ పరీక్షలకి మొత్తం 50,684 మంది దరఖాస్తులు చేసుకున్నారు.వారిలో 40,268 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.మొత్తంలో 79.45 శాతం హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మూడు సంవత్సరాల లా కోర్సుకు ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకోవడంతో ఈసారి రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించారు.మొత్తం 68 కేంద్రాలలో పరీక్షలను నిర్వహించారు.తెలంగాణలో 64 కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఏపీలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఫలితాలను జూన్ 20వ తేదీన విడుదల చేయనున్నారు.ప్రాథమిక కీ ని ఈనెల 6న విడుదల చేయనున్నారు. అభ్యంతరాలను ఈనెల 7 వరకు స్వీకరించనున్నట్లు లాసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి. విజయలక్ష్మి తెలిపారు.

## పోటీలో నిలబడ్డ కాంగ్రెస్,రెండో స్థానానికి కాంగ్రెస్ -హుజురాబాద్ లో అన్ని తానై నడిపించిన వొడితల ప్రణవ్



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 4: మంగళవారం వెలువడినటువంటి లోక్ సభ ఫలితాల్లో ఆశించిన ఫలితం రాకపోయినా బీజేపీ,బిఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టి గట్టి పోటీ ఇచ్చామని హుజురాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నుండి అద్భుతమైన మెజారిటీ ప్రజలు ఇచ్చారని దీనికి నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. హుజురాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉన్నా కూడా బిఆర్ఎస్ పార్టీ కంటే ఎక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసినందుకు,పార్టీపై నాపై ఎల్లప్పుడూ ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటూ,ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ సైనికులకు అభినందనలు తెలియజేస్తూ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపట్టబోయే ఏ పథకాన్ని అయినా హుజురాబాద్ గడపగడపకు అందించేలా కృషి చేస్తానని మీ ఇంటి బిడ్డగా ప్రతి సంక్షేమ పథకాన్ని మీ గడపగడపకు అందిస్తానని తెలియజేశారు.మరొకసారి హుజురాబాద్ నుండి మంచి మెజారిటీ ఇచ్చినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



## గంగారం గ్రాడ్యుయేట్ నూతన కమిటీ

జనసముద్రం న్యూస్ 4జూన్ 2024మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం గంగారం గ్రామం లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాల సాధన కొరకు ఏర్పడిన గ్రాడ్యుయేట్ కమిటీగౌరవ అధ్యక్షులు .మోల్కం వీరాస్వామి అధ్యక్షులు.. జెజ్జరి రాము ఉపాధ్యక్షులు..చుంచ సుధారాణి ముడిగ వీరాస్వామి ప్రధానకార్యదర్శి . చుంచ రంజీత్ కోశాధికారి . ఈసం రాజేష్ జె సంతోష్కార్యదర్శులు. చింత కృష్ణమూర్తి రోజారాణి బూర్క భరత్ జే ఝాన్సిఎస్ ఆనంద్ జే కిషోర్ ఎస్ సారంగపాణి మంతోజు ప్రకాష్జే రాజు ఎస్ రవికుమార్ వజ్జ లక్మయ్య జే రమేష్ రణదిరు పుల్సం కృష్ణ మోల్క%శీ% సమ్మయ్య సాంస్కృతిక కార్యదర్శులు.. జెజ్జరి నాగేశ్వర్రావు వజ్జా సారయ్య బూర్క ప్రదీప్ కుమార్ సమాచార కమిటీ. ఎదల్లపెల్లి శంకర్ మెంతిని సురేష్ .మమ్ ప్రశాంత్ఆడిట్ కమిటీ.చింత వినోద్ కుమార్ కుంజ సురేష్ మొల్క%శీ% శ్రీలత సలహాదారులు..సిడ్డబోయిన నర్సయ్య బుర్కయాకయ్య పెనుక రామయ్య మొల్కం లక్మినర్సు జెజ్జరి లక్మి నర్సు జెజ్జరి శివకృష్ణ జెజ్జరి వెంకటేశ్వర్లు మొల్కం రామనాధం చింత అజయ్ కుమార్ చింత కల్యాణి సిద్ధబోయిన సాంబయ్య చనాగేశ్వర్ రావు బుర్కరాజు స్వరూప ప్రభాకర్ నరేష్

## భువనగిరిలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువ నగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గ్రాండ్ విక్టరీ.బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 2,22,170 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం సాధించారు.

# యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్!



తాను తీసుకొచ్చిన ఓ గొప్ప ఆవిష్కరణ పక్కదారిపట్టి మానవాళికి కొత్త కష్టాలను తీసుకొస్తుంటే.. ఏ శాస్త్రవేత్త కూడా భరించలేడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమమేధ-ఏఐ) పితామహుడు జాఫ్రీ హింటన్ దీనికి మినహాయింపేమీ కాదు. అది 1888వ సంవత్సరం. ఏప్రిల్ పదమూడో తేదీ. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ తన సోదరుడు మరణించిన బాధలో ఉన్నారు. అంతలో అతని సహాయకుడు ఆరోజు ఫ్రెంచ్ పత్రికలన్నింటినీ పట్టుకొచ్చి చూపించాడు. అందులో 'ప్రజల చావులతో వ్యాపారం చేసిన బిజినెస్‌మ్యాన్ చనిపోయాడు' అని రాసి ఉంది. సోదరుడు చనిపోతే, తాను చనిపోయినట్టు పొరబడిన పత్రికలు అలా రాశాయని తెలుసుకోవడానికి ఆల్‌ఫ్రెడ్‌కు ఎంతో సమయం పట్టలేదు. అయితే, ఆ వార్తల్లోని ఒక్కో అక్షరం చదువుతుంటే అతని కండ్లు చెమ్మగిల్లాయి. 'నిర్మాణ రంగం, గనుల తవ్వకాల కోసమని తాను కనిపెట్టిన డైనమైట్.. చివరకు మానవాళి వినాశనానికి, యుద్ధాలకు కారణమవుతున్నది కదా!' అని అర్థం చేసుకొన్న ఆల్‌ఫ్రెడ్ అప్పుడే ఓ దృఢ నిర్ణయం తీసుకున్నారు. మానవాళికి ఉపయుక్తంగా ఉండే ఆవిష్కరణలకు పురస్కారాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ ప్రైజ్ ప్రారంభం కావడం వెనుక దాగిఉన్న కథ ఇది. సాంకేతిక రంగంలో ఏఐ ఎంతటి సంచలనాలను సృష్టిస్తున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఏఐతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో.. అదేస్థాయిలో ప్రతికూలతలూ ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడి నుంచి సినీ నటుల వరకు ఏఐ డీప్‌ఫేక్‌ల బారినపడి ఇబ్బందులు పడినవారే. ఏఐ కారణంగా లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారు కూడా. ఏఐ సాంకేతికతలో వస్తున్న నూతన ఒరవడులు 30 కోట్ల ఉద్యోగాలపై ప్రభావం చూపించవచ్చని అంతర్జాతీయ పెట్టుబడుల సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ హెచ్చరించింది.సామాన్యులను ఆదుకోవాలి: ఏఐ కారణంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోతుండటంపై ఏఐ పితామహుడు డాక్టర్ జాఫ్రీ హింటన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ రాకతో కంపెనీలు లాభాల బాట పట్టి ధనికులు మరింత సంపన్నులుగా మారుతుండగా.. ఉద్యోగాలు కోల్పోయి సామాన్యులు రోడ్డున పడిపోయే దుస్థితి వాటిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం సమాజానికి ఏ మాత్రం మంచిదికాదని హెచ్చరించారు. అందుకే దేశాలన్నీ 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్' (యూబీఐ) పాలసీని తీసుకురావాలని ఆయన నొక్కిచెప్పారు. మానవాళికే ముప్పు: బీబీసీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఏఐ సాంకేతికతపై జాఫ్రీ హింటన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కంపెనీల ఉత్పాదకత పెరిగి తద్వారా దేశాల ఆర్థిక స్థితిగతులు మెరుగవడానికి ఏఐ సాయపడుతుందని తొలుత సంతోషించా. అయితే, ఏఐ సాయంతో కంపెనీల యజమానులు మరింత సంపన్నులుగా మారుతున్నారు. అదే సమయంలో ఉద్యోగులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారు. ఇది సమాజంలో అసమానతలకు కారణమవుతున్నది. వచ్చే 5-20 ఏండ్లలో మొత్తం ఉద్యోగాల్లో సగానికి పైగా ఏఐ సాంకేతికతే ఆక్రమిస్తుంది. ఏఐతో ఉద్యోగాలే కాదు, మానవాళికి కూడా ముప్పు పొంచి ఉన్నది. ఇది మన మేధస్సును దాటుకొని విస్తరించవచ్చు. తనకు తానుగా ఆలోచించే స్థాయికి ఏఐ చేరుకోవచ్చు. అదే జరిగితే, మానవాళి ఉనికే ప్రశ్నార్థకమవుతుంది' అని హింటన్ ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుడు నోబెల్.. ఇప్పుడు హింటన్: డైనమైట్ ఆవిష్కరణ ద్వారా ఆయుధాలు, ఆయిల్ తదితర వ్యాపారాలు చేసి విపరీతంగా లాభాలు గడించిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్.. చివరకు తన ఆవిష్కరణ మానవాళి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తుండటాన్ని చూసి చలించిపోయారు. తన సంపదలో మెజారిటీ భాగాన్ని పక్కన పెట్టిన ఆయన.. దాని మీద వచ్చే వడ్డీని నోబెల్ ప్రైజ్‌ల రూపేణా మానవాళికి అత్యంత మేలు చేసే ఆవిష్కర్తలకు పంచాల్సిందిగా వీలునామా రాశారు. తన ఆవిష్కరణల ద్వారా పురుడుపోసుకొన్న ఏఐ.. మనిషి ఉపాధినే మింగేసే స్థాయికి చేరుకోవడాన్ని భరించలేని హింటన్ ఏఐ వల్ల కలిగే ప్రమాదాలను ప్రపంచానికి తెలియజేయాలని భావిస్తున్నారు. అంతేకాకుండా 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్' పాలసీ కోసం యూకే, యూఎస్ ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నారు.

ఏమిటీ 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్'?: దేశంలోని వయోజనులందరికీ ప్రతీనెలా బ్యాంకు ఖాతాలో కనీస మొత్తంలో ప్రభుత్వం డబ్బును జమ చేయాలి. దీన్నే 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యూబీఐ)'గా పిలుస్తున్నారు. పనులు చేయడానికి సామర్థ్యం, అర్హతలు ఉన్నప్పటికీ తగిన ఉద్యోగం దొరక్క బతకడానికి సరిపడా జీతం రానివారికి యూబీఐని ఇవ్వాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. 'వుయ్ వాంట్ యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్' అంటూ ఏఐ కారణంగా ఉద్యోగాలు పోగొట్టుకొన్న పలువురు ఇప్పటికే ఉద్యమాలు చేస్తున్నారు. అయితే, యూబీఐతో ఉత్పాదకత శక్తి తగ్గిపోతుందని, పనిచేసేవారు కూడా సోమరులుగా మారి దేశాల ఆర్థిక వ్యవస్థలే కుప్పకూలే ప్రమాదం రావొచ్చన్న విమర్శలూ ఉన్నాయి.




## సిట్రోన్ ఇండియా ప్రచారకర్తగా ఎంఎస్ ధోనీ..!

ప్రముఖ ఫ్రాన్స్ కార్ల తయారీ సంస్థ సిట్రోన్.. భారత్ క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీని తమ ప్రచారకర్తగా నియమించుకున్నది. భారత్‌లో తమ బ్రాండ్ ప్రచారకర్తగా ఎంఎస్ ధోనీ ఉంటారని శుక్రవారం ప్రకటించింది. తమ సంస్థ ప్రచారకర్తగా ఎంఎస్ ధోనీ త్వరలో ప్రచారాన్ని ప్రారంభిస్తారని ఓ ప్రకటనలో తెలిపింది. 'భారత్‌లోని ఉత్తమ క్రికెటర్లలో ఒకరైన మహేంద్ర సింగ్‌తో మా అనుబంధం దేశీయ మార్కెట్లో సుదీర్ఘ కాల ప్రయాణానికి ఉన్న నిబద్ధత అని మేం విశ్వసిస్తున్నాం. ఆయన వినయం, అంకిత భావం, శ్రేష్ఠత మా బ్రాండ్ ఆలోచనలకు పరిపూర్ణంగా సరిపోతాయి. ఎంఎస్ ధోనీతో మా అనుబంధంతో సుస్థిరంగా భవిష్యత్ మొబిలిటీ బలోపేతానికి దోహదం చేస్తుంది' అని సిట్రోన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ శిశిర్ మిశ్రా పేర్కొన్నారు. 'సిట్రోన్‌తో నా అనుబంధం ఎలక్ట్రిక్ మొబిలిటీకి సుస్థిర పరిష్కారాలు చూపుతుంది. కస్టమర్ల ఆకాంక్షలకు అనుగుణంగా అర్థవంతమైన ఆవిష్కరణలతో ముందుకెళ్లేందుకు ఉపకరిస్తుంది' అని ఎంఎస్ ధోనీ వ్యాఖ్యానించాడు.

## ఎఐ నిపుణులకు 50% అధిక వేతనం



న్యూయార్క్ : కృత్రిమ మేధా (ఎఐ)లోని నిపుణులు, ఇంజనీర్లకు టెక్ కంపెనీలు అధిక వేతనాన్ని ఆఫర్ చేస్తున్నాయి. సాధారణ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో పోల్చితే ఎఐ స్కిల్స్ కలిగిన వారికి 50 శాతం అధికంగా వేతనాలను పలు కంపెనీలు అందించడానికి ముందుకు వస్తున్నాయని లెవెల్స్.ఎఫ్‌వైఐ డేటా తెలిపింది. ఎఐ, ఎఐయేతర ఇంజనీర్ల మధ్య వేతన వ్యత్యాసాలు దాదాపు 50 శాతం వరకూ ఉన్నాయని విశ్లేషించింది. అమెరికాలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల వార్షిక వేతనం రూ.2.5 కోట్ల (3లక్షల డాలర్లు) వరకూ ఉండగా ఎఐయేతర టెకీల వేతనం కేవలం రూ. 83 లక్షలుగా ఉంది. ఎఐ, ఎఐయేతర సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల మధ్య ఈ వేతన వ్యత్యాసం 2022లో 30 శాతం ఉండగా.. ప్రస్తుతం ఇది దాదాపు 50 శాతానికి పెరిగింది. ఎఐలో మెరుగైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను తీసుకోవడంలో గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి.

## పదేళ్లలో రూ.8లక్షల కోట్లకు యూజ్డ్ కార్ల మార్కెట్

హైదరాబాద్ : వినియోగించిన కార్ల (యూజ్డ్ కార్ల)కు ఫైనాన్సింగ్‌లో తమ సంస్థకు ప్రస్తుతం ఐదు శాతం మార్కెట్ వాటా ఉందని కార్స్ 24 ఫౌండర్ గజేంద్ర జంగిడ్ తెలిపారు. కార్స్24 ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ (సిఎఫ్‌ఎస్‌పిఎల్) వచ్చే ఐదేళ్లలో రుణాల జారీలో రెట్టింపు వాటా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో గజేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. 2034 నాటికి దేశంలో యూజ్డ్ కార్ల అమ్మకాల మార్కెట్ రూ.8.3 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం ఇది రూ.2.07 లక్షల కోట్లు (25 బిలియన్ డాలర్లు)గా ఉందన్నారు. ఈ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో 69 శాతం యూజ్డ్ కార్లను ఫైనాన్స్ పద్ధతిలోనే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ఒక్క నగరంలోనే రూ.497 కోట్లకు మించి రుణాలను పంపిణీ చేశామన్నారు. రుణాల జారీలో ప్రతీ ఏడాది సగటున 30 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు. ఐ10, ఐ20, బలెనో మోడళ్లకు ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆదాయాలు పెరగడంతో కార్ల కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారన్నారు. తెలంగాణలో ప్రతీ నెల 1000 కార్లపైగా అమ్మకాలు చేస్తున్నామన్నారు. దీంతో యూజ్డ్ కార్ల అమ్మకాలు పెరుగుతున్నాయన్నారు. తమ కార్యకలాపాల విస్తరణకు పెట్టుబడులు కొనసాగుతాయన్నారు. దేశంలోని 200 నగరాల్లో కార్యకలాపాలు కలిగి ఉందన్నారు. మరో 50 పట్టణాలకు విస్తరించాలని నిర్దేశించుకున్నామన్నారు. తాము జారీ చేస్తున్న రుణాల్లో సగటు విలువ రూ.5.9 లక్షలుగా ఉందన్నారు. యూజ్డ్ కార్లకు గరిష్టంగా 6 ఏళ్ల కాలపరిమితితో రుణాలు జారీ చేస్తున్నామన్నారు. వడ్డీ రేటు 15 శాతం నుంచి ప్రారంభమవుతుందన్నారు.






## ఫ్లిప్‌కార్ట్‌లో వాటా కొనుగోలుకై గూగుల్ సిద్ధం!

టెక్నాలజీ దిగ్గజం గూగుల్ కొత్త రౌండ్ ఫైనాన్సింగ్‌లో మైనారిటీ వాటాను కొనుగోలు చేయడానికి ఇ-కామర్స్ విక్రేత ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడి పెట్టాలని ప్రతిపాదించింది. వాల్‌మార్ట్ గ్రూప్ కంపెనీ ఫ్లిప్‌కార్ట్ ఈ సమాచారాన్ని వెల్లడించింది. ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రకటనలో వాల్‌మార్ట్ నేతృత్వంలోని కొత్త ఫైనాన్సింగ్ రౌండ్‌లో భాగంగా ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్ మైనారిటీ పెట్టుబడిదారుగా చేర్చుతున్నట్లు ప్రకటించింది. ఈ దశ రెండు పార్టీల నుంచి నియంత్రణ, ఇతర విధానపరమైన ఆమోదాలకు లోబడి ఉంటుందని తెలిపారు. అయితే ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్ పెట్టుబడి పెట్టడానికి ప్రతిపాదించిన మొత్తం ఎంత అనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. దీంతోపాటు సేకరిస్తున్న నిధుల పరిమాణాన్ని కూడా తెలుపలేదు. ఈ క్రమంలో గూగుల్ ప్రతిపాదిత పెట్టుబడి దాని క్లౌడ్ సహకారం ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని విస్తరించేందుకు, దేశవ్యాప్తంగా వినియోగదారులకు మరింత సేవలందించడానికి దాని డిజిటల్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి సహాయపడతాయని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఫ్లిప్‌కార్ట్‌లో వాటాను పెంచుకోవడానికి వాల్‌మార్ట్ గతంలో 3.5 బిలియన్ డాలర్లు చెల్లించింది. దీంతో ఫ్లిప్‌కార్ట్‌లో వాల్‌మార్ట్ వాటా జనవరి 31, 2024 నాటికి దాదాపు 85 శాతానికి చేరుకుంది. జూలై నెలలో టైగర్ గ్లోబల్, ఎక్సెల్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్‌తో సహా కొంతమంది ప్రారంభ పెట్టుబడిదారులు తమ వాటాను వాల్‌మార్ట్‌కు విక్రయించారు. ఫ్లిప్‌కార్ట్‌లో టైగర్ గ్లోబల్ 4.1 శాతం, యాక్సెస్ 1.1 శాతం, బిన్నీ బన్సల్ 1.8 శాతం వాటాలను విక్రయించారు. 2018లో వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో సుమారు 77 శాతం వాటాను 16 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది.




## జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'..!




ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి. ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి. ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

